
## ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తుల గడువు పొడిగింపు




**భీమదేవరపల్లి/మార్చి25 (జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ కార్పొరేషన్ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించినట్లు భీమదేవరపల్లి ఎంపిడివో వీరేశం తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. ట్రాన్స్పోర్ట్ సెక్టార్, అగ్రికల్చర్ సెక్టార్, యానిమల్ హస్బండ్రీ, సెరికల్చర్, మైనర్ ఇరిగేషన్ తదితర కేటగిరీల్లో ఆసక్తి గల అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారాలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మండలంలోని ఎస్సీ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గడువు ముగియకముందే దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో కోరారు.

## వ్యాలిడేషన్ చట్టం2025 ఉపసంహరణకు పెన్షనర్ల వినతి



**భీమదేవరపల్లి/మార్చి 25 (జర్నలిస్ట్ వార్త):** ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్ల ఫెడరేషన్ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వ్యాలిడేషన్ చట్టం2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం భీమదేవరపల్లి తహసీల్దార్ రాజేష్‌కు ఫెడరేషన్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెన్షనర్లను వర్గీకరించే అధికారం కేంద్రానికి కల్పిస్తూ రూపొందించిన ఈ చట్టం 2025 మార్చి 25 నుంచి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ముందస్తు సమాచారం లేకుండా ఫైనాన్స్ బిల్లులో భాగంగా ఈ చట్టాన్ని ప్రవేశపెట్టి, అదే రోజున లోక్‌సభ ఆమోదించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలైతే ఉద్యోగ విరమణ తేదీ ఆధారంగా పెన్షనర్లను వర్గీకరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో పే కమిషన్ల అమలు కాలానికి ముందు రిటైర్ అయిన పెన్షనర్లు ప్రయోజనాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీవన వ్యయం పెరుగుతున్న నేపథ్యంలో పెన్షన్ పెంపు లేకపోవడం వల్ల వృద్ధ పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఫెడరేషన్ పేర్కొంది. అందువల్ల వ్యాలిడేషన్ చట్టం2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఆదిరెడ్డి, లింగయ్య, రాజమౌళి, చెన్నారెడ్డి, సారయ్య, చంద్రరెడ్డి, గోరెమియా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ముత్తారం టీం రెడీ




**భీమదేవరపల్లి/మార్చి25 (జర్నలిస్ట్ వార్త):** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముల్కనూర్ ప్రీమియర్ లీగ్–2026లో పాల్గొననున్న ముత్తారం క్రికెట్ జట్టుకు సంబంధించిన జెర్సీ బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ముత్తారం గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్ చేతుల మీదుగా జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత ఆటలను ఒక మంచి అలవాటుగా మార్చుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రీడలు ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో ముత్తారం జట్టు పాల్గొనడం గ్రామానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింతగా క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతను ఆటల వైపు ప్రోత్సహిస్తే వారు మంచి స్థాయికి చేరుకుంటారని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో ముత్తారం జట్టు గ్రూప్‌డి లో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ కార్యక్రమంలో జట్టు కెప్టెన్ రేణికుంట్ల విద్యాసాగర్, వైస్ కెప్టెన్ రేణికుంట్ల స్టీవెన్, టీం మేనేజర్ కొర్ర శ్రీకాంత్, సీనియర్ ప్లేయర్ రామ్ రెడ్డి, అలాగే జట్టు సభ్యులు ప్రభు, కిరణ్, అభి, ప్రేమ్ కుమార్, ఈశ్వర్, బ్రహ్మాజీ, శ్యామ్, విద్యాసాగర్, విజయ్, సురేష్, వినయ్, రాజు, చింటు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కు రిటైర్డు ఉద్యోగుల మెమొరాండం

### ప్రధాన మంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లాలని విజ్ఞప్తి




**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మార్చి 25 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఇన్‌చార్జ్ గారికి మెమొరాండం సమర్పించారు. రిటైర్డు ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గౌరవ ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లేలా ఈ వినతిపత్రాన్ని పంపించాలని కోరుతూ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి బి. పాపిరెడ్డి మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు అనేక ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలు, పెన్షన్ సమస్యలు, ఆరోగ్య సంబంధిత సౌకర్యాల లోపం వంటి అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డు ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. సహాధ్యక్షులు జి. వేమన్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ కాలంలో దేశానికి సేవ చేసినవారిని పదవీ విరమణ తర్వాత విస్మరించడం సరైంది కాదన్నారు. ఉపాధ్యక్షులు టీ. పెద్ది రెడ్డి మాట్లాడుతూ, రిటైర్డు ఉద్యోగుల సమస్యలు సంవత్సరాలుగా పేరుకుపోతున్నాయని, వాటి పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళా ఉపాధ్యక్షురాలు బి. పద్మలత మాట్లాడుతూ, ముఖ్యంగా మహిళా రిటైర్డు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య, భద్రతా సమస్యలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు, పలువురు రిటైర్డు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వినిపించారు. సమస్యల పరిష్కారం వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు.

# యువత స్మార్ట్‌ఫోన్‌లకు కాదు.. క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి.

### సర్పంచ్ బేతి సాంబయ్య



**వర్ధన్నపేట/ మార్చి 25(జర్నలిస్ట్ వార్త);** నేటి ఆధునిక యుగంలో యువత కేవలం స్మార్ట్‌ఫోన్‌లకే పరిమితం కాకుండా, శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలని వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య పిలుపునిచ్చారు. బుధవారం గ్రామ పరిధిలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన యువతకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదని, క్రీడలు యువతను చెడు మార్గాల నుండి మళ్ళిస్తాయని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ వంటి మహనీయుల స్ఫూర్తితో యువజన సంఘాలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని కొనియాడారు. చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జోగుల సంపత్ ,ఉపాధ్యక్షుడు బేతి ప్రసన్నప్రధాన కార్యదర్శి: సట్ల అనిల్ గౌడ్‌కోశాధికారి పెందోట మహంత్,సభ్యులు గోపాల్, మంద శ్రీకాంత్, లవన్, శివాజీ, అఖిల్, దినేష్ తదితరులు. పాల్గొన్నారు.

# డి హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

### దళిత హక్కుల కోసం మరింత దూకుడు

### అధ్యక్షుడిగా రాజారపు రత్నం



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మార్చి 25 (జర్నలిస్ట్ వార్త):** దళిత హక్కుల సాధనలో మరింత దూకుడుతో ముందుకు సాగాలన్న సంకల్పంతో ధీపీఎస్ (దళిత హక్కుల పోరాట సమితి) హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటైంది. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాలసముద్రంలో జరిగిన జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షుడిగా పెద్ద పెండ్యాల వాస్తవ్యుడు రాజారపు రత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల మనోహర్, ఉపాధ్యక్షుడిగా రెంటాల రమేష్ దేవాను నియమిస్తూ నాయకత్వానికి బలమైన బాటలు వేశారు. ఈ ఎన్నికలతో జిల్లాలో ధీపీఎస్ కార్యకలాపాలకు కొత్త ఊపిరి లభించనున్నదని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజారపు రత్నం ఘాటుగా స్పందిస్తూడ దళితులపై జరుగుతున్న అన్యాయాలను ఎట్టి పరిస్థితుల్లోనూసహించబోమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దళితుల సమస్యలను వెలికి తీసి, వాటి పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. అధికార వ్యవస్థలు నిర్లక్ష్యం ప్రదర్శించినా, అన్యాయం జరిగితే వెంటనే స్పందిస్తూ ధీపీఎస్ తరఫున పోరాటం ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, ధీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారపాక అనిల్ కుమార్, నిర్మాణ బాధ్యులు మధ్యల ఎల్లేష్‌తో పాటు జిల్లా, మండల కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంస్థను మరింత బలోపేతం చేసి, దళితుల హక్కుల పరిరక్షణలో ముందుండి పోరాడతానని హామీ ఇచ్చారు. జిల్లాలో దళితులపై పెరుగుతున్న వివక్ష, సామాజిక అన్యాయాల నేపథ్యంలో ఈ నూతన కార్యవర్గం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రతి సమస్యపై ధైర్యంగా స్వరం వినిపిస్తూ, దళిత సమాజానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## చలో ముంబైకి ధర్మసాగర్ నుంచే సన్నాహాలు

### ఎస్సీ వర్గీకరణ అమలుపై జాతీయ స్థాయిలో ఒత్తిడి అవసరం

### : సురేందర్ మాదిగ



**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, మార్చి 25 (జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ వర్గీకరణ అమలుకు దేశవ్యాప్తంగా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్‌ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు స్వయంగా అమలు చేసుకోవచ్చని స్పష్టం చేసినప్పటికీ, దేశంలోని అనేక రాష్ట్రాల్లో అది అమలులోకి రాకపోవడం బాధాకరమన్నారు. కొద్ది రాష్ట్రాల్లో మాత్రమే అమలవుతున్న నేపథ్యంలో మిగతా రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 7న ముంబైలో జరిగే జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిర్వహించనున్న 'చలో ముంబై' కార్యక్రమానికి విస్తృతంగా కార్యకర్తలు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ధర్మసాగర్ నుంచే ఈ సన్నాహాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఎండీ శంషుద్దీన్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, పుట్ట ప్రణయ్ మాదిగ, పుట్ట ప్రభాకర్ మాదిగ, బొడ్డు దీపక్ మాదిగ, మల్లెపల్లి అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని కుదేలు చేస్తున్న కేంద్రం

### బీజేపీ కుట్రలపై నాగయ్య ఆగ్రహం







**నర్సంపేట/మార్చి 25 (జర్నలిస్ట్ వార్త);** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానాలతో ఉపాధి హామీ చట్టం క్రమంగా బలహీనపడుతోందని, భవిష్యత్తులో పూర్తిగా ఎత్తివేయాలనే కుట్ర జరుగుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య మండిపడ్డారు. బీపీజీ రాంజీ పథకం కూడా అదే కుట్రలో భాగమని ఆరోపించారు. నర్సంపేట మండలం గురజాల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను బుధవారం కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూలీలు వేతనాలు ఆలస్యంగా వస్తున్నాయని, కూలి గిట్టుబాటు కాకపోవడం, తాగునీరు, వైద్యసదుపాయం, టెంట్లు, పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పనులు కూడా గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ... వామపక్ష సంఘాల పోరాటాలతో 2005లో సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. 2014 తర్వాత బడ్జెట్ కోతలతో పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కూలీలపై ఆంక్షలు పెంచి, రోజుకు రూ.100150కే పరిమితం చేయడం అన్యాయమన్నారు. ఈ కూలితో కుటుంబ పోషణ, పిల్లల చదువు, వైద్యం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. నిత్యావసర ధరలు పెంచుతూ, మరోవైపు ఉపాధి అవకాశాలు తగ్గించడం వల్ల పేదల జీవనం దుర్భరమైందన్నారు. గ్రామాల్లో యాంత్రీకరణతో పనులు తగ్గిపోవడంతో కార్మికులు వలసలు వెళ్తున్నారని తెలిపారు. తెలంగాణలో లక్షల సంఖ్యలో జాబ్‌కార్డులు ఉన్నప్పటికీ, చాలా తక్కువ మందికే పనులు లభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీపీజీ రాంజీ బిల్లును వెనక్కి తీసుకొని ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

పని దినాలను 100 నుంచి 200 రోజులకు పెంచాలని, రోజుకూలిని రూ.600కు పెంచాలని కోరారు. పని హక్కును హరించేందుకు ప్రయత్నిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, మొగులూరు శారద, నరసమ్మ, కళావతి, వెంకన్న, అనిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇతరుల కీడు కోరితే

# కర్మ ఖాతాలో లెక్క మొదలు!



మనసులో పుట్టే ఒక్క చెడు ఆలోచనే జీవితం గమనాన్ని మార్చేస్తుంది
మనిషి జీవితాన్ని నిర్ణయించేది అతని చేతలే కాదుడ అతని ఆలోచనలే. మనసులో పుడే ప్రతి భావం, ప్రతి సంకల్పంఅది మంచిదైనా చెడ్డదైనాజీవిత గమనాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా ఇతరుల కీడు కోరే ఆలోచన పుట్టిన క్షణం నుంచే, మన కర్మ ఖాతాలో లెక్క మొదలవుతుంది అనే సత్యాన్ని చాలామంది గమనించరు.
ఈ కాలంలో పోటీ పెరిగిందిడ అవకాశాలు తగ్గాయిడ అందుకే పరుల విజయాన్ని చూసి ఆనందపడే హృదయాలు తగ్గిపోతున్నాయి. అసూయ, ద్వేషం, కక్షలుఇవి నెమ్మదిగా మనిషి మనసులో స్థానం సంపాదిస్తున్నాయి. "అతను ఎదగకూడదు", "ఆమె పడిపోవాలి" అనే ఆలోచనలు నేడు చాలా మందిలో సహజంగా మారిపోతున్నాయి. కానీ ఈ ఆలోచనలు మనకు ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకునే వారు మాత్రం చాలా తక్కువ.
మనసు ఒక అద్దంలాంటిది. అందులో ప్రతిబింబించే భావాలు మన జీవితాన్ని ప్రతిఫలిస్తాయి. ఇతరుల కీడు కోరే మనసు, ముందుగా మన శాంతిని దోచుకుంటుంది. నిద్ర లేకుండా చేస్తుందిడ ఆలోచనల్లో కలవరాన్ని పెంచుతుందిడ చివరికి మన ఆనందాన్ని కరిగిస్తుంది. మనం ఎవరికైనా కీడు కోరుతున్నప్పుడు, నిజానికి మనకే కష్టాన్ని ఆహ్వానిస్తున్నామనే విషయం మనకు తెలియదు.
కర్మ అనే సూత్రం ఎప్పుడూ తప్పదు. మనం చేసే ప్రతి ఆలోచన, ప్రతి చర్యఅది చిన్నదైనా పెద్దదైనాఏదో ఒక రూపంలో మనకు తిరిగి వస్తుంది. ఇతరుల పతనం కోసం వేసిన ఒక్క అడుగు, మన పతనానికి బాట వేయగలదు. చెడు విత్తనం వేసి మంచి పంట కోయాలని ఆశించడం ఎంతవరకు సాధ్యం? అదే విధంగా చెడు ఆలోచనలతో మంచి ఫలితాలు రావడం అసాధ్యం.
సమాజంలో మనం చూస్తున్న అనేక ఉదాహరణలు దీనిని నిరూపిస్తాయి. పరుల అభివృద్ధిని చూసి ద్వేషంతో ఉన్నవారు, చివరికి తమ అభివృద్ధిని కోల్పోయారు. కానీ ఇతరుల విజయాన్ని చూసి ప్రోత్సహించినవారు, తమ జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ఎందుకంటే మంచి ఆలోచనలే మనలో శక్తిని పెంచుతాయిడ చెడు ఆలోచనలు మన శక్తిని క్షీణింపజేస్తాయి.
ఇది కేవలం ఆధ్యాత్మిక సత్యం మాత్రమే కాదుడ మానసిక సత్యం కూడా. మనసులోని చెడు భావాలు ఒత్తిడిని పెంచుతాయిడ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయిడ సంబంధాలను చెడగొడతాయి. మంచి భావాలు మాత్రం మనసుకు ప్రశాంతతను ఇస్తాయిడ శక్తిని పెంచుతాయిడ జీవితాన్ని సార్థకం చేస్తాయి.
ఇతరుల కీడు కోరే మనసు ఎప్పుడూ అసంతృప్తితో ఉంటుంది. ఎంత ఉన్నా తక్కువగానే అనిపిస్తుంది. కానీ ఇతరులకు మంచి కోరే హృదయం మాత్రం చిన్న విజయాల్లోనూ ఆనందాన్ని కనుగొంటుంది. అదే నిజమైన సంపద. అదే నిజమైన విజయం.
మనిషి తన జీవితాన్ని మార్చుకోవాలంటే, మొదట తన ఆలోచనలను మార్చుకోవాలి. పరులపై అసూయ, ద్వేషం పెంచుకోవడం కాకుండా, వారి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. "అతను ఎలా సాధించాడు?" అని నేర్చుకోవాలి గానీ, "అతను ఎందుకు సాధించాడు?" అని బాధపడకూడదు.
ప్రతి ఉదయం మనసులో ఒక మంచి సంకల్పంతో మొదలు పెట్టాలి"నేను ఎవరికీ కీడు కోరనుడ అందరికీ మంచి జరగాలి" అని. ఈ చిన్న మార్పే మన జీవితాన్ని పూర్తిగా మార్చగలదు. మనసులో మంచితనం పెరిగిన కొద్దీ, మన జీవితంలో ఆనందం కూడా పెరుగుతుంది.
ఇతరుల కీడు కోరే ఆలోచన పుట్టిన క్షణమే కర్మ ఖాతా తెరుచుకుంటుందిడ ప్రతి అక్షరం అక్కడ నమోదు అవుతుంది. కానీ పరులకు మంచి కోరే మనసే, మన జీవితాన్ని వెలుగుతో నింపుతుంది. కాబట్టి కీడు కాదుమంచినే కోరుకుందాండ అదే మన భవిష్యత్తుకు బలమైన పునాది.



సీనియర్ జర్నలిస్ట్ కొట్టే లెనిన్ సుధాకర్
9908401581

# మాతా శిశు సంక్షేమమే అంగన్వాడి ప్రధాన లక్ష్యం

**నర్సంపేట/మార్చి 25 (జర్నలిస్ట్ వార్త):**
మాతా శిశువులకు పౌష్టికాహారం అందించడం అంగన్వాడి కేంద్రాల ప్రధాన ఉద్దేశమని ఐసీడీఎస్ అధికారులు పేర్కొన్నారు. ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలోని శాంతినగర్ అంగన్వాడి కేంద్రంలో సీడీపీవో మధురిమ అధ్యక్షతన ఏఎల్ఎంఎస్సీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీవో మధురిమ మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాతా శిశు సంక్షేమం కోసం పౌష్టికాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను కూడా అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కమిటీ సభ్యులంతా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు గాజుల జ్యోతి, జగన్నాథ దీపికలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటి నుండి పిల్లలు ఐదు సంవత్సరాలు పూర్తయ్యే వరకు ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.





అనంతరం చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్, కౌన్సిలర్ బత్తిని రాజేందర్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి టీచర్లు దాసరి రమాదేవి, నల్లా భారతి, గొర్రె రాధ, బత్తిని శిరీష, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు నాడెం రాజ్యలక్ష్మి, బాలుగు రజిత, అనిత, జ్యోతి, దీపిక, సంధ్య, మమత, స్వాతి తదితరులు పాల్గొన్నారు

# అథ్లెటిక్స్ లో సత్తా చాటిన పరిశోధక విద్యార్థిని మమతకు ఘన సన్మానం







**హన్మకొండ/మార్చి 25(జర్నలిస్ట్ వార్త):**
కాకతీయ యూనివర్సిటీ: అంతర్జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ విభాగంలో పతకాలు సాధించి కాకతీయ విశ్వవిద్యాలయ కీర్తిని చాటిన పరిశోధక విద్యార్థిని పెండ్యాల మమతను బుధవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఢిల్లీలో మార్చి 8 నుండి 13 వరకు, నిర్వహించిన ఇంటర్నేషనల్ ప్యారా అథ్లెటిక్స్ పోటీల్లో మమత అద్భుత ప్రతిభ కనబరిచారు. షాట్‌పుట్, జావలిన్ త్రో విభాగాల్లో ఆమె తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని కాంస్య పతకాలతో వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం కమ్మపల్లి తమ స్వగ్రామానికి చేరుకున్నారు. . ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య మాట్లాడుతూ గ్రామానికి చెందిన మమత ప్రస్తుతం కేయూ రాజనీతి శాస్త్ర విభాగంలో పరిశోధన చేస్తున్నా క్రీడల్లో ప్రతిభ సాధించడం అనేది గొప్పవిషయమన్నారు. కన్నా తల్లి తండ్రులకు చదువుతున్న క్యాంపస్ కు మంచిపేరు తీసుకొన్చిందని అభినందన సభ ఏర్పాటు చేసి మమతను శాలువాతో సత్కరించాడం జరిగిందన్నారు. పరిశోధనలు చేస్తూనే క్రీడల పట్ల మమతకు ఉన్న మక్కువ, పట్టుదల స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తెలంగాణ రాష్ట్రానికి, యూనివర్సిటీకి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ క్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ వి. సత్యనారాయణ, డాక్టర్ వి. నాగరాజులతో పాటు పరిశోధక విద్యార్థులు కల్లేపల్లి ప్రశాంత్, కేతపాక ప్రసాద్, రవి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చిల్పూర్ మండల కన్వీనర్ గా రంగు హరీష్ గౌడ

**స్టేషన్ ఘన్పూర్/ మార్చి 25,(జర్నలిస్ట్ వార్త) ;**
చిల్పూర్ బిఆర్ఎస్ మండలకన్వీనర్ గా రంగు హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య ఒక ప్రకట నలు తెలియజే యడంజరిగింది. ఈ సందర్భంగా రంగు హరీష్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ బలో పేతానికి అన్ని విధాలకృషి చేస్తానన చిల్పూ ర్ మండల బిఆర్ఎస్ నూతన కన్వీనర్ గా నాపై నమ్మకం తో నియమించిన తెలంగాణ తొలి ఉప



ముఖ్యమంత్రి వర్యులు మాజీ ఎమ్మెల్యే రాజ య్య తనకిచ్చిన ప్రతి పనిని తుచా తప్పకుండా పాటిస్తానని . రాబోయే ఎంపీ టీసీ ఎన్నికల వరకు బూతు సర్వే చేయించి, బిఆర్ఎస్ జండా ఎగరవే స్తామని బూతు కన్వీనర్లను అప్రమత్తం బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని చేస్తానని అన్నారు. తనకి అవకా శం కల్పించిన తెలంగాణ రాష్ట తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్యకు, జిల్లా మండల నాయకులకు హృద యపూర్వక ధన్యవాదములు, తెలిపారు.



# బయ్యారం గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.



**బయ్యారం/,మార్చి 25.(జర్నలిస్ట్ వార్త);**బయ్యారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి గ్యాస్ ఏజెన్సీ గోదాం,కార్యాలయంను జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు,స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్,పంపిణీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే పారదర్శకంగా అందజేయాలని స్పష్టం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఆలస్యం, అక్రమాలు, ఫిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో డిప్యూటీ తహసీల్దార్ సునీల్,ఎస్ఐ తిరుపతి,ఆర్ఐలు ఉపేందర్,వెంకన్న,గ్యాస్ ఏజెన్సీ ప్రోప్రయిటర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.

## -సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి.



**బయ్యారం/,మార్చి 25.(జర్నలిస్ట్ వార్త):**
సేవాలాల్ సేన లంబాడీల ఐక్యవేదిక లంబాడి హక్కుల పోరాట సమితి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో పాల్గొనే మమ్మల్ని ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవి నాయక్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మా గిరిజనులకి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సేవాలాల్ మహారాజ్ గుడిని హైదరాబాద్ లోనే నిర్మించాలని తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడం అన్యాయం.కనీసం మా గోడును తెలిపే హక్కు మాకు లేదా,,అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరన్నారు.అర్ధరాత్రి నక్సలైట్ల మాదిరి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యం కాదు..? అరెస్టు అయిన వారిలో లంబాడీల ఐక్య వేదిక బయ్యారం మండల అధ్యక్షులు జరుపుల శ్రీను నాయక్,సేవాలాల్ సేన జిల్లా నాయకులు తేజావత్ రవీందర్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఇస్లావత్ అభిరాం నాయక్ ఉన్నారు.

# వరి,ఆయిల్ పామ్ సాగులో ప్రోత్సాహకాలపై అవగాహన.





**బయ్యారం/,మార్చి 25.(జర్నలిస్ట్ వార్త);**బయ్యారం మండలం కొత్తపేట రైతు వేదికలో రైతులకు వరి రకాలు, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుత కాలానికి అనుకూలమైన అధిక దిగుబడి ఇచ్చే వరి రకాల ఎంపిక, విత్తనాల నాణ్యత, సమగ్ర పద్ధతుల్లో సాగు విధానాలు గురించి వ్యవసాయ అధికారి కే.రాజు వివరించారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు లభించే లాభాలు,సాగు విధానం,ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి సమగ్రంగా తెలియజేశారు.ఈ సమావేశంలో ఉద్యానవన అధికారి శాంతి ప్రియ ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్ పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ అమృత రెడ్డి ప్రసంగిస్తూ వరి రకాల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం,ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆదాయం పెంపు అవకాశాలను వివరించారు.ఈ సమావేశంలో ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీలపై తీర్మానం మాదిగలపై మోపిన మోసం!

## కేంద్రంపై దళిత నేతల ఆగ్రహం - లౌకిక రాజ్యానికి విరుద్ధంగా నిర్ణయాలు



**ఎల్కతుర్తి/ మార్చి (జర్నలిస్ట్ వార్త):**
ఎస్సీలకు సంబంధించిన హైకోర్టు తీర్మానం మాదిగలపై అన్యాయం చేయడమేనని దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు సాతూరి వెంకన్న మాదిగ తీవ్రంగా విమర్శించారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించారు.హైకోర్టులో చేసిన అప్పీల్ ద్వారా మాదిగల హక్కులను బలహీనపర్చే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. భారతదేశం లౌకిక రాజ్యమని, అన్ని కులాలు, మతాలకు సమాన హక్కులు కల్పించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తున్నారని అన్నారు.మాదిగలను క్రైస్తవ మతంతో అనుసంధానం చేస్తూ తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని, ఇది సమాజంలో విభేదాలను రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించారు. రాజ్యాంగంలోని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మత మార్పిడులకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఆరోపించారు.మాదిగల అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్న ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు

